
# హంస వాయిస్

మా అక్షరం... సామాన్యుడి గళం


కర్నూలు | నంద్యాల


ఆదివారం | 02 మార్చి 2025 | 8 పేజీలు


## ఆర్థిక కష్టాలున్నా హామీలు అమలుచేసే దిశలో ముందుకు వెళ్తున్నాం: మంత్రి టి.జి భరత్



### పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి హాజరు

కర్నూలు, మార్చి 1 (హంస వాయిస్): రాష్ట్రం ఆర్థికంగా కష్టాల్లో ఉన్నప్పటికీ ప్రజలకు మంచి చేసేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. కర్నూలు నగరంలోని బంగారుపేటలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు.

2లో..

## బడ్జెట్ పై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలు అర్ధరహితం



- గత పాలకుల కంటే రెండింతలు అధికంగా కూటమి ప్రభుత్వం బడ్జెట్లో నిధులు కేటాయించింది
- ఎంపీ బస్తిపాటి నాగరాజు

2లో..

# అభ్యర్థులే.. ఇన్చార్జిలు!

- తేల్చి చెప్పిన టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్
- మంత్రి మంత్రాలయం పర్యటన
- ఇన్చార్జి ఎవరో తేల్చాలని పట్టుపట్టిన కార్యకర్త
- ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులే ఇన్చార్జి లు అని చెప్పిన లోకేష్
- ఆలూరు, మంత్రాలయంలో ఇన్చార్జి కోసం పలువురు నేతల పోటీ
- లోకేష్ ప్రకటనతో ఇన్చార్జి లు ఎవరనేది స్పష్టత
- ఇప్పటికైనా గ్రూపు రాజకీయాలకు ఫుల్ స్టాఫ్ పడేనా..?

2లో..




మాధవరం రాఘవేంద్ర రెడ్డి


బీ.వీరభద్ర గౌడ్

కర్నూలు బ్యూరో, మార్చి 01 (హంస వాయిస్): ఉమ్మడి కర్నూలు జిల్లాలో టీడీపీ ఓడిన చోట ఇన్చార్జి ఎవరు అనేది తరచూ వార్తల్లోకి ఎక్కుతూనే ఉంది. అయితే ఈ వార్తలకు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ తెరదించారు. పార్టీ ఓడిన చోట ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థి ఇన్చార్జి గా అంటారు అని తెగేసి చెప్పారు. దీంతో ఉమ్మడి కర్నూలు జిల్లాలో పార్టీ ఓడిన ఆలూరు, మంత్రాలయంలో ఇన్చార్జి లు ఎవరు అనేది స్పష్టత ఇచ్చినట్టైంది. లోకేష్ ప్రకటన తోనైనా ఆ నియోజకవర్గాల్లో కుమ్ములాటలకు స్వస్తి పడుతుందని పలువురు చర్చించుకుంటున్నవైనం పై

**హంస వాయిస్ ప్రత్యేక కథనం..**

## మార్చి 8 న అంతర్జాతీయ మహిళా దినోత్సవం 2025

- అంతర్జాతీయ మహిళా దిన వారోత్సవాలు.
- జిల్లా ఎస్పీ ఆదేశాలతో జిల్లాలోని పోలీస్ స్టేషన్లో మహిళలు,విద్యార్థినిలకు ఓపెన్ హౌస్.
- ర్యాలీలు నిర్వహించిన కర్నూల్ జిల్లా పోలీసులు
- మహిళలు, చిన్నారుల రక్షణ, వారి భద్రతే మా ప్రధాన ధ్యేయం: ఎస్పీ విక్రాంత్ పాటిల్

2లో..

## విద్యార్థిని శ్రీలేఖ ను పరామర్శ కలెక్టర్ పి.రంజిత్ బాషా



8లో..

## 9 నెలలుగా 99 శాతం పెన్షన్లు 1న విజయవంతంగా అందజేస్తున్నాం: మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి



8లో..



## ఆర్థిక కష్టాలున్నా హామీలు అమలు చేసే దిశలో ముందుకు వెళ్తున్నాం: మంత్రి టి.జి భరత్

లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి స్వయంగా పింఛన్లు అందజేశారు. పింఛన్ల పంపిణీలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆయన లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి సమస్యలు లేవని.. సమయానికి పింఛన్ అందజేస్తున్నారని మహిళలు మంత్రితో చెప్పారు.అనంతరం మంత్రి టి.జి భరత్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో విధ్వంసం తప్ప జరిగిందేమీ లేదన్నారు. తమ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సీఎం చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని మళ్లీ గాడిలో పెట్టేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. సూపర్ 6 హామీలు ఒక్కొక్కటి అమలు చేస్తూ ముందుకు వెళుతున్నామన్నారు. దేశ విదేశాల్లోని పెట్టుబడిదారులు ఏపీవైపు చూసే పరిస్థితిని కల్పిస్తున్నామని చెప్పారు. తమ ప్రభుత్వం తీసుకొచ్చిన ఇండస్ట్రియల్ పాలసీ వల్ల ఏపీకి పెట్టుబడులు పెద్ద ఎత్తున వస్తున్నాయన్నారు. రానున్న రోజుల్లో ప్రజల కోసం ఎన్నో మంచి కార్యక్రమాలు చేసేందుకు చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కష్టపడుతున్నట్లు తెలిపారు. విధ్వంసమైన రాష్ట్రాన్ని సంక్షేమం, అభివృద్ధిలో ముందుంచుతామన్నారు. పరిస్థితులను అర్థం చేసుకొని ప్రజలందరూ ఓపికతో ఉండాలని కోరుతున్నట్లు మంత్రి టి.జి భరత్ చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ యస్. రవీంద్ర బాబు, కార్పొరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

## బడ్జెట్ పై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలు అర్థరహితం

**కర్నూలు, మార్చి 1(హంస వాయిస్):**

**రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలు అర్థరాహితమని ఎం.పి బస్తిపాటి నాగరాజు అన్నారు...కర్నూలు రూరల్ మండలం పంచలింగాల గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, ఇంటింటికి తిరిగి లబ్ధిదారులకు పెన్షన్ డబ్బులను అందజేశారు.. ఈ సందర్భంగా ఎం.పి నాగరాజు మాట్లాడుతూ గత పాలకుల కంటే రెండింతలు అధికంగా కూటమి ప్రభుత్వం రాష్ట్ర బడ్జెట్లో నిధులు కేటాయించిందని తెలిపారు.. అన్ని వర్గాలకు మేలు చేసేలా బడ్జెట్ రూపొందించారన్నారు.. ఇక ఎన్నికల మ్యానిఫెస్టోలోని హామీలకు కట్టుబడి ఉన్నామన్న ఎం.పి..రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని తెలిపారు..ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కృష్ణ యాదవ్, రఫిక్, సచివాలయం ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు..**



# అభ్యర్థులే.. ఇన్చార్జీలు!

**ఉమ్మడి కర్నూలు జిల్లాలో 2024 ఎన్నికల్లో టీడీపీ రెండు పార్లమెంట్, 13 అసెంబ్లీ నియోజకవర్గాల్లో పోటీ చేసింది. ఒక నియోజకవర్గం పొత్తుల్లో భాగంగా బీజేపీ కి ఇచ్చింది. దీంతో ఆ ఎన్నికల్లో రెండు పార్లమెంట్, 12 11 నియోజకవర్గాల్లో టీడీపీ అభ్యర్థులు విజయం సాధించారు. అయితే టీడీపీ తరుపున ఆలూరు నుంచి వీరభద్ర గౌడ్, మంత్రాలయం నుంచి రాఘవేంద్ర రెడ్డి పోటీ చేసి ఓటమి పాలయ్యారు.**

**ఇన్చార్జి పదవుల పై రచ్చ రచ్చ:**

ఆలూరు, మంత్రాలయం లో టీడీపీ అభ్యర్థులు ఓటమి పాలయిన తర్వాత ఇన్చార్జి పదవి కోసం ఆయా నియోజకవర్గాల్లోని టీడీపీ నేతలు తీవ్రంగా ప్రయత్నించారు. తమకే ఇన్చార్జి పదవి వస్తుందని ప్రచారం చేసుకున్నారు. ముఖ్యంగా ఆలూరు లో ఈ పరిస్థితి ఎక్కువగా ఉంది. వీరభద్ర గౌడ్ ఓటమి తర్వాత ఇన్చార్జి పదవి కోసం మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ, గుమ్మనూరు జయరాం సోదరుడు గుమ్మనూరు శ్రీనివాసులు, మాజీ ఇన్చార్జి వైకుంఠం శివ ప్రసాద్, బొజ్జమ్మ, మాజీ జడ్పీటీసీ మీనాక్షి నాయుడు లు ప్రయత్నం చేశారు. వైకుంఠం శివప్రసాద్ సతీమణి వైకుంఠం జ్యోతికి ఇన్చార్జి పదవి ఖరారు అవుతుందని కూడా జోరుగా ప్రచారం సాగుతోంది. ఇప్పటికే వైకుంఠం శివప్రసాద్, జ్యోతి సభ్యత్వం కోసం నియోజకవర్గం మొత్తం తిరిగారు. అలాగే నారా లోకేష్ జన్మదినం సందర్భంగా దేవన కొండ లో పెద్ద ఎత్తున కార్యక్రమం నిర్వహించారు. అలాగే మిగతా నేతలు కూడా శివప్రసాద్ కు ఇన్చార్జి పదవి వస్తుందని ప్రకటించారు. మరో పక్క మంత్రాలయంలో ఎన్నికల ముందు వరకు ప్రస్తుత జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి ఇన్చార్జి గా ఉండేవారు. అయితే ఎన్నికల సమయంలో మాజీ కేడీసీసీ ఛైర్మెన్ మాధవరం రామిరెడ్డి కుమారుడు మాధవరం రాఘవేంద్ర రెడ్డికి టికెట్ దక్కింది. దీంతో ఎమ్మెల్యే గా పోటీ చేసి ఓటమి పాలయ్యారు. ఇన్చార్జి పదవి తిరిగి తిక్కా రెడ్డి కే వస్తుందని జోరుగా ప్రచారం జరిగింది.

**లోకేష్ ప్రకటన తో ఆశావహుల ఆశల పై నీళ్ళు:**

ఆలూరు, మంత్రాలయం ఇన్చార్జి పదవుల కోసం చాలా మంది నేతలు ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. తమకు ఇన్చార్జి పదవి వస్తుంది అంటే.. తమకు వస్తుంది అని ప్రచారం చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో శనివారం మంత్రాలయం శ్రీ గురు రాఘవేంద్ర పట్టాభిషేక మహోత్సవాలకు నారా లోకేష్ జిల్లాకు వచ్చారు. ఈ సందర్భంగా ఓ కార్యకర్త ఇన్చార్జి ఎవరో..? స్పష్టంగా చెప్పాలని పట్టుబట్టారు. దీంతో కార్యకర్త ప్రశ్నకు స్పందించిన లోకేష్ అభ్యర్థులే ఇన్చార్జి గా అంటారు అని చెప్పారు. దీంతో కార్యకర్త ప్రశ్నకు సమాధానం దొరకడం తో అక్కడ నుంచి వెళ్లి పోయారు. లోకేష్ సమాధానం తో జిల్లాలో ఆలూరు, మంత్రాలయం ఇన్చార్జి లు ఎవరు అనేది కూడా నేతలకు, కార్యకర్తలకు స్పష్టత వచ్చినట్టు అయ్యిందని పలువురు చర్చించుకుంటున్నారు. ఆలూరు లో వీరభద్ర గౌడ్, మంత్రాలయంలో రాఘవేంద్ర రెడ్డి ఇన్చార్జి గా కొనసాగుతారని, ఇక ఇన్చార్జి ఎవరు అనే వివాదానికి తెరపడుతుందని టీడీపీ నేతలు ఆశిస్తున్నారు.

### కుమ్ములాటలకు జరపడేనా..?:

**ఇన్చార్జి పదవుల కోసం, ఆధిపత్యం కోసం ఉమ్మడి కర్నూలు జిల్లా టిడిపిలో చాలా నియోజకవర్గాల్లో కుమ్ములాటలు కొనసాగుతూనే ఉన్నాయి. ముఖ్యంగా ఆలూరు, మంత్రాలయం నియోజకవర్గం లో ఈ కొంగులాటలు తారాస్థాయిలో ఉన్నాయి. ఇన్చార్జి పదవి కోసం నేతలు ఎవరికి వారుగా గ్రూపులుగా విడిపోయి పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దీంతో ఎవరు వెనుక వెళ్లాలో అర్థం కాక కార్యకర్తలు తలలు పట్టుకుంటున్నారు. ఒక నేత వెంట వెళితే మరొక నేత పలకరించడం లేదు. పనులు అసలే చేయడం లేదు. దీంతో ఏళ్ల తరబడి పార్టీ జెండా మోసిన తమకు గ్రూపు రాజకీయాల వల్ల తీరని నష్టం జరుగుతోందని వాపోతున్నారు. అధికారం ఉన్న ఒక్క పని కూడా చేసుకోలేని దుస్థితి ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు ఐదేళ్లు ఆ పార్టీ నేతలతో కొట్లాడితే... ఇప్పుడు టిడిపి అధికారంలో ఉండి సొంత పార్టీ నేతలతో పనుల కోసం ఫైట్ చేయాల్సి వస్తుందని వాపోతున్నారు. లోకేష్ ప్రకటనతోనైనా ఆశిస్తున్నారు. మరి చివరికి ఏం జరుగుతుందో తెలియాలి అంటే కొంతకాలం వేచి చూడాల్సిందే..!!!**

# మార్చి 8 న అంతర్జాతీయ మహిళా దినోత్సవం - 2025

**కర్నూలు, మార్చి 1 (హంస వాయిస్) :**

మార్చి 8 వ తేదీ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని కర్నూల్ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు అంతర్జాతీయ మహిళా దినవారోత్సవాలలో భాగంగా జిల్లాలోని పోలీస్ స్టేషన్లలో మహిళల భద్రత కోసం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. దీనిలో భాగంగా మెడికల్ క్యాంపు, ఓపెన్ హౌస్ ను సందర్శించిన మహిళలు, విద్యార్థినిలకు పోలీస్ అధికారులు పోలీస్ స్టేషన్ లో జరుగు విధులు, మహిళా సహాయ కేంద్రం పట్ల అవగాహన, పోలీసులు పనితీరు, వాడే పరికరాలు, పలు రికార్డుల నిర్వహణ తదితర విషయాలపై వివరించారు. మహిళా పిఎస్ డిఎస్పి శ్రీనివాసాచారి ఆధ్వర్యంలో కర్నూల్ కలెక్టరేట్ గవర్నమెంట్ హాస్పిటల్ నుండి పోలీసులు ఐ సి డి ఎస్ ఇతర శాఖల వారు కలిసి మహిళ ల భద్రత ,హక్కులు సాధికారతపై అవగాహన ర్యాలీ చేపట్టారు. మహిళా చట్టాలు, ఫోక్సో యాక్ట్, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ సామాజిక మాధ్యమాలు మరియు సైబర్ క్రైమ్స్ పై తీసుకోవలసిన జాగ్రత్తలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. బాలికలు తప్పనిసరిగా స్వీయ రక్షణ కలిగి ఉండాలని, ఎదుటివారి నుండి తమను తాము రక్షించుకోవడం నేర్చుకోవాలని తెలిపారు. స్వీయ రక్షణ నైపుణ్యాలు, దృఢంగా మానసికంగా శారీరకంగా దృఢంగా ఉండాలని, అదేవిధంగా సైబర్ భద్రత నియమాలు గురించి ప్రస్తుతం మనం టెక్నాలజీ యుగంలో ఉన్నామని, స్మార్ట్ మొబైల్స్ ఎక్కువగా వాడవద్దని, మొబైల్ ఫోన్స్ ఎక్కువగా వాడటం వలన సైబర్ క్రైమ్ లాంటి నేరాలు, జరగడానికి అవకాశం ఉందని, అనాథరైస్డ్ యాప్స్ మరియు మొబైల్స్ లో వచ్చే లింకులు సెలెక్ట్ చేయవద్దని తెలిపారు. జిల్లాలోని అనేక ప్రాంతాల నుండి వచ్చిన బాలికలందరూ మంచిగా చదువుకొని సమాజానికి, దేశానికి, రాష్ట్రానికి ఉపయోగపడాలని తెలిపారు. పోలీస్ శాఖ మహిళల రక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, ఎల్లవేళలా పోలీస్ సిబ్బంది సహాయం,సహకారాలు ఉంటాయని పోలీస్ అధికారులు తెలియజేశారు. మహిళలు/చిన్నారులకు అత్యవసర సమయంలో సహాయం కొరకు హెల్ప్‌లైన్ నెంబర్లు చైల్డ్ హెల్ప్ లైన్:1098, ఉమెన్ హెల్ప్ లైన్:181, పోలీస్ హెల్ప్ లైన్:100 / 112, సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్:1930 , పోలీస్ కంట్రోల్ రూమ్ వాట్సాప్ నంబర్ 7777877722 కు నెంబర్లకు కాల్ చేసి పోలీసుల సహాయం పొందాలని తెలియజేశారు.





## రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి లోకేష్ ని కలిసిన ఏపీ రజక కార్పొరేషన్ చైర్మన్ సావిత్రి

**కర్నూలు, మార్చి 1(హంస వాయిస్):**

మంత్రాలయ అసెంబ్లీ నియోజకవర్గానికి పర్యటనకు వచ్చిన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ని రజక కార్పొరేషన్ చైర్పర్సన్ సావిత్రి కలిసి కర్ణాటక ,తెలంగాణలో వలె ఆంధ్రప్రదేశ్లో కూడా ఆధునిక ధోబిఘాట్లను ప్రతి జిల్లా కేంద్రంలో నిర్మించాలని, ప్రస్తుతం రజక వృత్తిదారులకు ఇస్తున్న ఉచిత విద్యుత్తు 150 యూనిట్ల నుండి 250 యూనిట్లకు పెంచాలని, బీసీ వర్గానికి కేటాయించే బడ్జెట్లలో రజకులకు ప్రత్యేకంగా కొంత నిధిని ఏర్పాటు చేయాలని, రాష్ట్రంలో గల ఆయా దేవస్థాన పాలకవర్గంలో బ్రాహ్మణలకు ,నాయి బ్రాహ్మణులకు ప్రత్యేక జీవోతో కల్పించిన డైరెక్టర్లు లాగే రజకులకు కూడా ఆయా దేవస్థానములలో డైరెక్టర్లుగా చోటు కల్పించాలని కోరారు. గౌరవనీయులు నారా లోకేష్ స్పందిస్తూ బీసీ మినిస్టర్ తో పాటు మీరు కూడా ప్రత్యేకంగా అమరావతిలో వచ్చి కలవాలని కోరుతూ ఈ సమస్యలన్నీ పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారని ఆమె తెలిపారు.

## కూటమి హామీలు అమలుకి మార్గ నిర్దేశనం చేసేలా బడ్జెట్

**- పత్తికొండ నియోజకవర్గం సమన్వయకర్త చిప్పగిరి రాజశేఖర్**


**పత్తికొండ, మార్చి 1 (హంస వాయిస్) :**

కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ శుక్రవారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ పై పత్తికొండ నియోజవర్గం జనసేన పార్టీ సమన్వయబాధ్యుడు సిజి రాజశేఖర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర 202526 ఆర్థిక సంవత్సర బడ్జెట్ సంక్షేమం, సుస్థిర అభివృద్ధి లక్ష్యంగా ఉంది. అందుకు అనుగుణంగా కేటాయింపులు ఉన్నాయి. గత ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అస్తవ్యస్తం చేసింది. భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ సహకారంతో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ఆర్థిక క్రమశిక్షణతో రెవెన్యూ లోటు, ద్రవ్య లోటు తగ్గించే చర్యలు చేపట్టింది. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పంచాయతీరాజ్ శాఖకు పెద్ద ఎత్తున నిధులను, అన్నదాత సుఖీభవ, పేదలకు ఆరోగ్య బీమా, పింఛన్ల పెంపుదల, దీపం 2 పథకాలకు నిధుల కేటాయింపుతోపాటు మిగిలిన సూపర్ సిక్స్ పథకాల హామీలను తప్పకుండా నెరవేరుస్తామని బడ్జెట్ కేటాయింపుల ద్వారా నిరూపించుకున్నామన్నారు. 'తల్లికి వందనం' పథకాన్ని ఈ ఏడాది మే నుంచి అమలు చేసేందుకు రూ.9,407 కోట్లను కేటాయించారు, అన్నదాతలకు భరోసానిచ్చేలా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా బడ్జెట్ రూపొందించిన ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్, రైతాంగానికి మేలు చేసే బడ్జెట్ ప్రవేశపెట్టిన వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, ఆర్థిక, ప్రణాళిక, వ్యవసాయ శాఖల అధికారులకు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## వివక్షరహిత సమాజ నిర్మాణానికి కృషి చేద్దాం.



**దేవనకొండ, మార్చి 1, (హంస వాయిస్)**

వివక్షరహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మాజీ సర్పంచ్ బాటమీద రాజన్న, మాజీ ఉపసర్పంచ్ గిరిపోగు సత్య రాజు పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని తెర్నేకల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులచే వివక్ష రహిత సమాజ నిర్మాణం పై ప్రతిజ్ఞ చేయించి అవగాహన కల్పించారు. జిల్లా వినియోగదారుల హక్కుల కమిషనర్ నారాయణరెడ్డి సూచనలతో పాఠశాలలో వివక్షత రహిత సమాజం నిర్మాణంపై కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరిని ప్రేమతో చూడాలని కుల, మత విభేదాలతో చూడరాదని అందరూ సమానులే అని విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కృష్ణమూర్తి, గ్రామ పెద్దలు చిన్న హనుమంతు, దుబ్బ వెంకన్న, రాజు పాల్గొన్నారు.

## మానవుని జీవన విధానానికి విజ్ఞాన శాస్త్రం ప్రాముఖ్యత ఎంతో ఉంది

**- ఇస్రో మాజీ శాస్త్రవేత**

**కర్నూలు ప్రతినిధి, మార్చి 1 ( హంస వాయిస్ ):**

మానవుని యొక్క జీవన విధానానికి విజ్ఞాన శాస్త్రం యొక్క ప్రాముఖ్యత ఎంత ఉందని ఇస్రో మాజీ శాస్త్రవేత్త పి చంద్రశేఖర్ అన్నారు. శనివారం కర్నూలు నగరంలోని విద్యానగర్ మాంటెస్సోరీ పాఠశాలలో సైన్స్ డే ని పురస్కరించుకొని విజ్ఞాన ప్రదర్శన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇస్రోకు చెందిన ప్రముఖ మాజీ శాస్త్రవేత్త, అధ్యాపకులు పి చంద్రశేఖర్ విచ్చేశారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని వారు మాట్లాడుతు మానవుని యొక్క మనుగడకు, జీవన విధానానికి విజ్ఞాన శాస్త్రం యొక్క ప్రాముఖ్యత ఎంతో ఉందని మానవుడి యొక్క మేధస్సు గ్రహాంతరాలకు వ్యాప్తి చెందడంలో విజ్ఞాశాస్త్రం కీలక పాత్ర పోషించిందని,చంద్రమండలంపై మానవుడు అడుగు పెట్టడానికి,నేటి యుగంలో మనం అనుభవించే ప్రతి సౌకర్యంలోనూ సైన్స్ దాగి ఉందని తెలిపారు. భూమి ఉపరితలంపైకి పంపిన సాటిలైట్ వ్యవస్థ,సైన్స్ గురించి క్లుప్తంగా విద్యార్థులకు వివరించారు ఇందులో భాగంగా విద్యార్థులకు గల సందేహాలకు సమాధానం చెప్పారు. అనంతరం విజ్ఞాన ప్రదర్శనలో నైపుణ్యాన్ని కనబరిచిన విద్యార్థులకు మోంటెస్సోరి విద్యా సంస్థల అధినేత రాజశేఖర్ బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైన్స్ డే ని పురస్కరించుకొని చేపట్టిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఎవరి ప్రతిభను వారు అద్భుతంగా ప్రదర్శించారని, ఈ




ప్రదర్శన విద్యార్థుల పట్ల సృజనాత్మకతను నింపుతుందని అందువల్ల రాబోవు కాలంలో తమ విద్యార్థులు ఏ విధమైన పోటీ పరీక్షలలో అయిన ఉత్తీర్ణత సాధించగల మనోధైర్యం వారికి కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తయారుచేసిన గంగా నదిని శుద్ధి చేయు విధానం ఆకర్షణీయంగా నిలిచింది. అంతేకాకుండా నీరుచిమ్ము యంత్రాలు, సోలార్ విద్యుత్ వ్యవస్థ, మానవుని నాడీ వ్యవస్థ, అధునాతనమైన వ్యవసాయ పనిముట్ల తయారీ, నీటిని శుద్ధి చేయు విధానములు మరియు పలు అంశాల గురించి పరికరాలను తయారుచేసి చూపరులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో మోంటెస్సోరి విద్యాసంస్థల అధినేత రాజశేఖర్, పాఠశాల ఇంచార్జ్ స్వర్ణలత, సమన్వయకర్త రేణుక రెడ్డి, పరిపాలన అధికారి పురుషోత్తం రెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## ఇంటర్ పరీక్షలు జాగ్రత్తగా వ్రాయండి: ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

**నంద్యాల , మార్చి 1 (హంస వాయిస్):**

నంద్యాల జిల్లా వెలుగోడులో ఉన్న ఏపీ మోడల్ స్కూల్, జూనియర్ కాలేజ్ విద్యార్థులతో ఫోన్ ద్వారా ముచ్చటించి ఇంటర్మీడియట్ పరీక్షలు జాగ్రత్తగా వ్రాయాలని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు. శనివారం వెలుగోడు గ్రామంలోని ఏపీ మోడల్ స్కూల్, జూనియర్ కాలేజ్ నందు చదువుతున్న మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ విద్యార్థులు పరీక్షలకు హాజరు కావడంతో పరీక్షను ఎలా రాశారు ఎలా చదువుతున్నారు అనే వివరాలను ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి విద్యార్థినులతో ఫోన్లో సంభాషించి అడిగి తెలుసుకున్నారు. పరీక్షల సమయము నందు ఎలాంటి భయాందోళనలు చెందకుండా ప్రశాంతంగా పరీక్షలకు హాజరు కావాలని పరీక్షలు ఎలా రాయాలి ఎలాంటి జాగ్రత్తలు పాటించాలి అని విద్యార్థులకు సూచనలను ఇచ్చారు. విద్యార్థులు పరీక్షలను 100% ఉత్తీర్ణత సాధిస్తామని ఎంపీ డాక్టర్ శబరికి విద్యార్థులు చెప్పారు. అందుకు వారు సంతోషించి మీకు ఎలాంటి సహాయం కావాలన్న నేను ముందు ఉండి మీకు అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తానని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి హామీ ఇవ్వడం, పరీక్షల గురించి వివరాలు తెలుసుకున్నందుకు వెలుగోడు మండల విద్యాశాఖ అధికారులు నంద్యాల ఎంపీ శబరి కి ధన్యవాదములు తెలిపారు.





## మంత్రి నారా లోకేష్ కు ఘన స్వాగతం పలికిన నేతలు, అధికారులు

**మంత్రాలయం, మార్చి 1(హంస వాయిస్):**

మంత్రాలయం గురురాఘవేంద్ర పట్టాభిషేక ఉత్సవాలకు విచ్చేసిన రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి, ఐటి, ఎలక్ట్రానిక్ అండ్ కమ్యూనికేషన్స్, ఆర్టీజీ శాఖా మంత్రి నారా లోకేష్ కు ఘన స్వాగతం లభించింది. శనివారం విజయవాడ నుంచి మంత్రి లోకేష్ మంత్రాలయం స్కూల్ గ్రౌండ్ కు ఉదయం 9.35 గంటలకు చేరుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులు, ఎంపీ, ఎమ్మెల్సీ లు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. మంత్రి లోకేష్ కు స్వాగతం పలికిన వారిలో జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, ఎమ్మెల్సీ బీటీ నాయుడు, పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, కర్నూలు జిల్లా టీడీపీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి, కుడా ఛైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, మంత్రాలయం టీడీపీ ఇంఛార్జ్ ఎన్.రాఘవేంద్ర రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు, జిల్లా అధికారులు తదితరులు ఉన్నారు. శ్రీ రాఘవేంద్ర స్వామి గురువైభవోత్సవ వేడుకల్లో పాల్గొన్న అనంతరం మధ్యాహ్నం 12.30 గంటలకు మంత్రి విజయవాడ బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు మంత్రికి ఘనంగా వీడ్కోలు పలికారు.



## ప్రశాంతంగా ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు

**కర్నూలు ప్రతినిధి, మార్చి 1 (హంస వాయిస్ ):** ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని కర్నూలు జిల్లా ఆర్ ఐ ఓ గురువయ్య శెట్టి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు శనివారం ఉదయం 9 గంటలకు ప్రారంభమై 12 గంటల వరకు జరిగాయని తెలిపారు. చాలావరకు విద్యార్థులు ఉదయం ఎనిమిది గంటల 30 నిమిషాలకు పరీక్ష కేంద్రాలను చేరుకున్నారని అన్నారు. మొదటి సంవత్సరం 23755 మంది విద్యార్థులకు గాను 23144 మంది పరీక్షకు హాజరైనట్లు సూచించారు. మొదటి రోజు 611 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాలేదని తెలిపారు.ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలలో రెండవ రకం ప్రశ్న పత్రానికి విద్యార్థులు పరీక్ష రాయడం జరిగింది అన్నారు. జిల్లాలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదని, ఆర్ ఐ ఓ, డి వి ఈ ఓ, స్పెషల్ ఆఫీసర్, డిఇసి, ఫ్లయింగ్ స్క్వాడ్స్, సిట్టింగ్ స్క్వాడ్స్ పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసినట్టు ఆయన తెలిపారు.

## నేడు ఉచిత దంత వైద్య శిబిరం

**కర్నూలు ప్రతినిధి, మార్చి 1 (హంస వాయిస్):** జాన్సన్ డెంటల్ కేర్ వారి ఆధ్వర్యంలో నేడు ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు డా.డి.సందీప్‌కుమార్, డా.టి. ప్రణీతలు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వైద్య శిబిరం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఉంటుందని దంత సమస్యలు గల ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. వైద్య శిబిరం జొహరాపురం రోడ్డులోని సరస్వతినగర్ నందు గల వినాయక టెంపుల్ పదురుగా మల్లికార్జున షాపు పక్కన గల జాన్సన్ డెంటల్ కేర్‌లో ఉంటుందని తెలిపారు. ఆసక్తి గల వారు ఈ వైద్య శిబిరంలో పాల్గొని ఉచిత దంత పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ ఉచిత శిబిరంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ఉచిత డెంటల్ కిట్ ఇవ్వబడునని అన్నారు.ఫోన్ నెంబర్లు 9242349191, 9966635114ను సంప్రదించాలని కోరారు.

# కామన్ పీజీ సెట్ రద్దు చేయాలి

- యూజీసీ ముసాయిదాను ఉపసంహరించుకోవాలి.
- జీవో నెం.77 ను రద్దు చేయాలి.
- కేంద్ర రాష్ట్ర బడ్జెట్లో ఉన్నత విద్యకు అధిక నిధులు కేటాయించాలి.
- ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు డిమాండ్



**కర్నూలు, మార్చి 1 ( హంస వాయిస్ ):**

కామన్ పీజీ సెట్ ను తక్షణమే రద్దు చేయాలని, పీజీ ప్రవేశ పరీక్షలను యూనివర్సిటీలకే అప్పజెప్పాలని యూజీసీ ముసాయిదాను ఉపసంహరించుకోవాలని, జీవో నెంబర్. 77 ను తక్షణమే రద్దు చేయాలని, కేంద్ర రాష్ట్ర బడ్జెట్లో ఉన్నత విద్యకు అధిక నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాయలసీమ విశ్వవిద్యాలయం నందు ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.శరత్ కుమార్ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమన్న, ఏఐఎస్ఏ జిల్లా కార్యదర్శి నాగార్జున, ఎస్ఎఫ్ఐ యూనివర్సిటీ కన్వీనర్ రామకృష్ణ, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసులు, బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ విద్యార్థి సంఘం నాయకులు రాజీవ్, ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ నాయకులు రామరాజు లు హాజరై, మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉన్నత విద్యను నిర్వీర్యం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీలో గత ప్రభుత్వం తీసుకొచ్చిన కామన్ పీజీ సెట్ పేరుతో అన్ని యూనివర్సిటీలను ఉమ్మడిగా ప్రవేశ పరీక్షలను నిర్వహించడం జరిగిందని, దీని ద్వారా పీజీ విద్యలో ప్రవేశాలు తగ్గిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో పీజీ ప్రవేశ పరీక్షలను యూనివర్సిటీలే నిర్వహించే స్వేచ్ఛ ఉన్నప్పుడు ప్రవేశాల కోసం విద్యార్థులు పోటీ పడేవారని, ప్రస్తుతం ఆ పరిస్థితులు లేవని అన్నారు. అదేవిధంగా జీవో నెంబర్ 77 పేరుతో రాష్ట్రంలో ఉండే పీజీ విద్యార్థులను అనేక ఇబ్బందులకు గురి చేశారని అన్నారు. దీని ద్వారా పీజీలో ప్రభుత్వ సీటు రాకపోతే, ప్రైవేట్ యూనివర్సిటీలో చేరే అవకాశం ఉంటుందనే ధీమాతో ప్రైవేటు యూనివర్సిటీలలో చేరడం జరుగుతుందని, కానీ గత ప్రభుత్వం నిర్దాక్షిణ్యంగా జీవో నెంబర్ 77 ను అమలు చేశారని అన్నారు. అదేవిధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉన్నత విద్యకు పెద్దపీట వేస్తామని అనేక ప్రగల్భాలు పలుకుతున్నప్పటికీ, కానీ వారు చెప్పే మాటలకు, చేసే పనులకు ఏమాత్రం పొంతనలేదని అన్నారు. కొఠారి కమిషన్ చెప్పిన విధంగా విద్యారంగానికి కేంద్రంలో 10 శాతం, రాష్ట్రంలో 30 శాతం, నిధులు కేటాయించాలని సూచనలు ఇవాళ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వాటికి భిన్నంగా కేటాయించడం జరుగుతుందని వారు అన్నారు. నిన్నటి రోజున ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ లో కేవలం 10 శాతం నిధులు కేటాయించి, చేతుల దులుపుకున్నారని, "నేతి బీరకాయలో నెయ్యి" ఉన్న చందంగా విద్యార్థులకు మొండి చేయి చూపించారని అన్నారు. అదేవిధంగా ఉన్నత విద్యకు 900 కోట్ల రూపాయలు అవసరమైతే, కేవలం 200 కోట్ల రూపాయలు మాత్రమే నిధులు విడుదల చేయడం దుర్మార్గమని అన్నారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన యూజీసీ ముసాయిదా లో అంశాలు చాలా విచిత్రకరమైనవిగా ఉన్నాయని, 10 సంవత్సరాలపాటు విద్యారంగంలో కానీ, అడ్మినిస్ట్రేషన్ లో కానీ, వ్యాపార రంగంలో కానీ అనుభవం ఉంటే వారిని వీసీలుగా నియమించుకోవచ్చు అనే నిబంధన పూర్తిగా విద్యారంగానికి విరుద్ధమని అన్నారు. కావున తక్షణమే కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన యూజీసీ ముసాయిదా ను ఉపసంహరించుకోవాలని, ఉన్నత విద్యకు శాపంగా మారిన జీవో నెంబర్ 77ను రద్దు చేయాలని, కామన్ పీజీ సెట్ ను రద్దు చేసి, పీజీ ప్రవేశ పరీక్షలను యూనివర్సిటీలకే అప్పజెప్పాలని, కేంద్ర రాష్ట్ర బడ్జెట్లో ఉన్నత విద్యకు అధిక నిధులు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు, లేనిపక్షం లో రాష్ట్రవ్యాప్తంగా అన్ని విద్యార్థి,యువజన సంఘాలను ఏకం చేసి, ఉద్యమించేందుకు సిద్ధంగా ఉన్నామని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి అశోక్,యూనివర్సిటీ నాయకులు ఈశ్వర్,ఎస్ఎఫ్ఐ నాయకులు సందీప్, ఏఐఎస్ఏ నాయకులు మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- మార్చి 3న కలెక్టరేట్ ఎదుట ఆందోళన -6న చలో విజయవాడ



**కర్నూలు, మార్చి 1 ( హంస వాయిస్ ):**

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్ మునెప్ప డిమాండ్ చేశారు. శనివారం ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సమితి పిలుపుమేరకు ఏఐటీయూసీజిల్లా కార్యాలయంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు మాణిక్యం అధ్యక్షత వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి మునెప్ప మాట్లాడుతూ గత ఎన్నికల సందర్భంగా కూటమి ప్రభుత్వము అధికారంలోకి వస్తే మున్సిపల్ కార్మికుల సమస్యలన్నీటిని పరిష్కరిస్తామని చెప్పి నేటి వరకు పరిష్కరించలేదన్నారు. క్యాబినెట్ సమావేశంలో ఆప్కాస్ ను. రద్దు చేస్తామని కూటమి ప్రభుత్వం చెప్పిందన్నారు. ఆప్కాస్ రద్దు చేయవలసివస్తే మున్సిపల్ ఔట్సోర్సింగ్ కార్మికులకు వేతనాలు చెల్లింపు బాధ్యత స్థానిక మున్సిపల్ అధికారులే చెల్లించాలన్నారు. ప్రైవేటు ఏజెన్సీ కంపెనీలకు అప్పజెప్పరాదన్నారు. అవుట్సోర్సింగ్ కార్మికుల కనీస వేతనం 36 వేలు చెల్లించాలన్నారు. అవుట్సోర్సింగ్ కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలని వారు డిమాండ్ చేశారు. పర్మినెంట్ కార్మికులకు మూడు సంవత్సరముల పెండింగ్ సరెండర్ లీవ్ డబ్బులు. విడుదల చేయాలన్నారు. కార్మికులకు పనిముట్లు సకాలంలో ఇవ్వాలని, హెల్త్కేర్డులు మంజూరు చేయాలని కోరారు. కొబ్బరి నూనె, సబ్బులు ఇంఫార్మ్ బట్టలను తక్షణమే ఇవ్వాలి అన్నారు. కుటుంబంతోతో ఆనందంగా గడపడానికి ఆదివారం రోజున పూర్తి సెలవులు ఇవ్వాలన్నారు. కార్మిక సమస్యలు పరిష్కరించకుంటే భవిష్యత్తు ఆందోళన కార్యక్రమాన్ని ఉధృతం చేస్తామని ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. ఈనెల 3న కలెక్టరేట్ ఎదుట ఆందోళనలు చేయడం జరుగుతుందని అప్పటికి ప్రభుత్వం దిగిరాకపోతే 6న చలో విజయవాడ కార్యక్రమం నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు.

**ఈ సమావేశంలో ఏఐటీయూసీ నగర కార్యదర్శి జీ చంద్రశేఖర్, ఆటోవర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఈశ్వర్, ఏఐటీయూసీ డిప్యూటి కార్యదర్శి రామాంజనేయులు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్ క్రిష్ణారెడ్డి, ఏపీ మున్సిపల్ వర్కర్లైయూనియన్ నాయకులు అయ్యరాజు, స్వాములు, జయరాముడు, మల్లి, ఆశావర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రామిజాభీ, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమన్న నగర కార్యదర్శి అశోక్, భవననిర్మాణ సంఘం కార్మికులు ఇర్మియా. ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు గణేష్, నాగరాజు, ఈశ్వర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.**




## అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలు

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల, మార్చి 1 ( హంస వాయిస్ )::**

ఈనెల 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వారం రోజులపాటు మహిళా సాధికారతపై అనేక కార్యక్రమాలు చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. శనివారం నంద్యాల పట్టణంలోని ఇండోర్ స్టేడియం నుండి మున్సిపల్ కార్యాలయం వరకు నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ ర్యాలీని జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్, అడిషనల్ ఎస్పీ మంద జావలి ఆల్ఫెన్స్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ పిడి లీలావతి, జిల్లా ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలలో భాగంగా మొదటి రోజు ఆడబిడ్డ పుట్టగానే బిడ్డను అభినందిస్తూ బిడ్డ పేరు మీద మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలన్నారు. అలాగే గతంలో మహిళలు సాధించిన విజయాలను గుర్తుకు తెచ్చుకుంటూ స్మరించుకోవాలన్నారు. సమాజంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న మహిళలను గుర్తించి సంబంధిత మహిళలకు చేయూతనందించి స్వశక్తితో ఎదిగేలా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. స్త్రీ పారిశ్రామికవేత్తగా రాణిస్తే వేలాది మంది మహిళలను భాగస్వామ్యం చేయడమే కాకుండా సంబంధిత మహిళలు ఆర్థికంగా నిలుదొక్కునేటట్లు చేయొచ్చని కలెక్టర్ తెలిపారు. స్త్రీ పురుష తారతమ్యం లేకుండా పిల్లలను మంచిగా చదివించి ఉన్నత వ్యక్తులుగా తీర్చిదిద్ది సమాజాన్ని ముందుకు నడిపించే స్థాయికి తీసుకురావాలన్న ఆలోచన తల్లిదండ్రుల్లో ఉండాలని కలెక్టర్ ఈ సందర్భంగా అన్నారు. మహిళలు ఆర్థికంగా అభ్యున్నతి సాధించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతోందన్నారు. అంతకుముందు ఇండోర్ స్టేడియంలో మొక్కలు నాటే కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. అడిషనల్ ఎస్పీ మంద జావలి ఆల్ఫెన్స్ మాట్లాడుతూ మహిళలు అన్నిరంగాల్లో పురుషులతో సమానంగా రాణిస్తున్నారని, సమాజంలో తమకంటూ ఓ ప్రత్యేకత, హోదాను, గుర్తింపును తెచ్చుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి సిపిఓ వేణుగోపాల్ భూగర్భ జల శాఖ డిడి రఘురాం, ఆర్టీసీ ఆర్ఎం రజియా సుల్తానా, సాంఘిక సంక్షేమ శాఖ డిడి చింతామణి, పశుసంవర్ధక అధికారి గోవింద నాయక్ తదితరులు పాల్గొన్నారు.






### ఎస్టీ రిజర్వేషన్ పునరుద్ధరణకై మంత్రి నారా లోకేష్ ని కలసిన

## కర్నూలు జిల్లా వాల్మీకి సంఘాల జేఏసీ

**కర్నూలు, మార్చి 1 ( హంస వాయిస్ ):**

*ఆంధ్రప్రదేశ్ మానవ వనరుల శాఖ మాత్యులైన గౌరవ నారా లోకేష్ నేటి మంత్రాలయం పర్యటన నేపథ్యంలో.. కర్నూలు జిల్లా వాల్మీకి/బోయ సంఘాల ఐక్య కార్యాచరణ సమితి నాయకులు తిరుపతి సాయి,లక్ష్మీకాంత్, సుకుమార్, బాల వెంకటేశ్వర్లు, నీలకంఠ, హుసేని ల ఆధ్వర్యంలో ఈరోజు గౌరవ నారా లోకేష్ ని కలవడం జరిగింది.గత ఎన్నికలకు ముందు లోకేష్ యువగళం పాదయాత్ర సందర్భంగా లోకేష్ వాల్మీకి/బోయలకు ఎస్టీ రిజర్వేషన్ పునరుద్ధరణ జరిగేలా చూస్తానని హామీ ఇవ్వడం జరిగింది... కానీ ఇంతవరకు ఈ రిజర్వేషన్ పునరుద్ధరణ జరగలేదు. కావున రాష్ట్రంలో ఉన్న వాల్మీకి/బోయ సామాజిక వర్గానికి ఎస్టి రిజర్వేషన్ పునరుద్ధరణ విషయంలో జరుగుతున్న అలసత్వాన్ని ఆయన దృష్టికి తీసుకెళ్లడం జరిగింది,ఈ విషయంలో వెంటనే దృష్టి సారించి వాల్మీకులకు ఎస్టీ రిజర్వేషన్ పునరుద్ధరణ త్వరితగతిన జరిగేలా చూడాలని తెలియజేస్తూ ఒక వినతిపత్రాన్ని నారా లోకేష్ కి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా గౌరవ నారా లోకేష్ సానుకూలంగా స్పందిస్తూ...వాల్మీకి/బోయలకు ఎస్టీ రిజర్వేషన్ పునరుద్ధరణ జరిగేలా చూస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాల్మీకి ఉద్యోగుల సంఘం నాయకులు ఈశ్వరయ్య, లక్ష్మీనారాయణ,వెంకటరెడ్డి, శేఖర్, తిరుమల నాయుడు ఎమ్మిగనూరు వాల్మీకి వనభోజన సమితి నాయకులు మల్లయ్య, తిమ్మారెడ్డి, యాపిలయ్య మరియు ఆంధ్రప్రదేశ్ వాల్మీకి/బోయ సంఘం నాయకులు రాముడు,పాండు తదితరులు పాల్గొన్నారు.



## ఇది అంకెల గారడి బడ్జెట్




### నగర కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జిలాని భాష

**కర్నూలు, మార్చి 1 ( హంస వాయిస్ )::**

ఇటీవల కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అంకెల గారడి బడ్జెట్ అని కర్నూల్ సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు కే జిలాని భాష శనివారం ఉదయం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిలాని భాష మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ 3.22 లక్షల కోట్ల రూపాయలని ఆంధ్రప్రదేశ్ చరిత్రలో మొదటిసారిగా అంకెల గారడి ప్రభుత్వమని, బడ్జెట్ ఓట్ల కోసం ప్రజలకు హామీలు ఇచ్చి అందలం ఎక్కి కూర్చున్నారని ఈరోజు ఇచ్చిన హామీలను విస్మరించారని ఇచ్చిన హామీలను బడ్జెట్లో ఏ ఒక్కటీ కేటాయించ కుండా అరకొర బడ్జెట్ ఇది కూటమి ప్రభుత్వమా కోతల ప్రభుత్వమా అని ప్రశ్నించారు. అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో 54 లక్షల రైతులకు 6300 కోట్ల రూపాయలు కేటాయించడం అయినదని గిట్టుబాటు ధర లేక రైతులు ఇబ్బంది పడుతుంటే ముష్టి 300 కోట్లు బడ్జెట్లో కేటాయించడం విడ్డూరంగా ఉందని, తల్లికి వందనం కార్యక్రమంలో ఇంటిలో ఎంతమంది పిల్లలు ఉంటే అందరికీ 15000 ఇస్తామన్నారు మీ ప్రభుత్వంలో వాటికి 12,000 కోట్ల రూపాయల అవసరమైతే 9600 కోట్లు మాత్రమే మీ బడ్జెట్లో కేటాయించారని, ఎంతమందిని మీ లిస్టు నుంచి తీసివేయాలని మీ ఉద్దేశం అని మహిళలకు ఉచిత బస్సు అన్నారని ఆ ఊసే లేదని ఈ బడ్జెట్లో వాటికి పైసా కేటాయించలేదని వెనుకబడిన రాయలసీమ జిల్లాలకు పైసా కేటాయించలేదని ఒకప్పటి రథనాలు సినిమా ఇప్పుడు సమస్యలసీమగా మారిందని రాయలసీమ అభివృద్ధి కోసం ఇక్కడి మంత్రులు ఒకరైన మాట్లాడాలని ప్రశ్నించారు. ఇలా అమలు కాని హామీలు ఇచ్చి విద్యార్థులను, మహిళలను, రైతులను మోసం చేయడమే అని మహాశక్తి పథకం నెలకు 1500 రూపాయలని 18 సంవత్సరాల దాటిన ప్రతి ఆడపిల్లకి 1500 రూపాయలు ఇస్తామన్నారని ఈ బడ్జెట్లో ఆ ఊసే లేదని దీపం 2 పథకంలో బడ్జెట్లో కోత విధించారని ప్రతి ఒక్క పథకానికి కోత విధించారని ఇది కోతల ప్రభుత్వము ఒకసారి టిడిపి జనసేన బిజెపి మూడు పార్టీల వారు కూర్చుని ఆలోచించుకోవాలని ఇలాంటి అమలు కాని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేయడం ఎంతవరకు సబబు అని కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాను అని మీ పాలన వచ్చి 9 నెలలు కాలేదు అప్పుడే ప్రజల్లో వ్యతిరేకత మొదలైందని ఇప్పుడు ఎన్నికలు వచ్చినా మీకు 10 సీట్లు కూడా దక్కవని ఆలోచనలో ఉన్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి సుదీర్ఘ అనుభవం ఉంది ఉన్న మీరు ఇలాంటి అమలు కాని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేయడం మంచిది కాదని మరోసారి టిడిపి ప్రభుత్వం కొనసాగాలంటే అమలు కాని హామీలు ఇవ్వకూడదని ఒకవేళ ఇస్తే తొమ్మిది నెలల్లో లక్ష కోట్ల అప్పులు చేసిన మీరు ఆ డబ్బులు ఎక్కడ పెట్టారని రాష్ట్ర ఆదాయాన్ని ఎక్కడ వినియోగిస్తున్నారని ప్రశ్నించారు రాష్ట్ర ప్రజలకు తెలియపరచాల్సిన అవసరం ఎంతైనా ఉందని శ్వేత పత్రం విడుదల చేయాలని జిలాని భాష డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఓబీసీ సెల్ జిల్లా చైర్మన్ డివి సాంబశివుడు జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ ఎన్ సి బజారన్న ఐఎన్టియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ సుంకన్న, మహిళ కాంగ్రెస్ మాజీ చైర్మన్ ఎస్ ప్రమీల, మాజీ కోఆర్డినేషన్ చైర్మన్ అనంత రత్నం మాదిగ, ఈ లాజరస్, ఖాద్రి పాషా, రియాజుద్దీన్, బి సుబ్రహ్మణ్యం, ఆర్ ప్రతాప్, వసి భాష పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను త్వరితగతిని పూర్తి చేయాలి

### మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆదేశం



**బనగానపల్లె , మార్చి 1 ( హంస వాయిస్ ):** బనగానపల్లె పట్టణంలో ప్రజల సౌకర్యార్థం చేపట్టిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆదేశించారు.. నేడు బనగానపల్లె పట్టణంలో కొత్తగా నిర్మిస్తున్న డ్రైనేజీ నిర్మాణ పనులను మంత్రి స్వయంగా పరిశీలించారు. జుర్రేరు వాగులోకి మురికి నీరు కలవకుండా, ప్రత్యామ్నాయంగా కొత్తగా పట్టణంలో నిర్మిస్తున్న ఈ డ్రైనేజీ నిర్మాణ పనులను మరింత వేగవంతం చేయాలని సూచించారు.. ఆస్థానం వద్ద సీసీ రోడ్ల రోడ్ల పనులు పరిశీలన.....అనంతరం బనగానపల్లెలోని ఆస్థానం వద్ద సీసీ రోడ్ల అభివృద్ధి పనులను మంత్రి పరిశీలించడం జరిగింది.. సీసీ రోడ్ల పనులు సాధ్యమైనంత వేగంగా పూర్తి చేయాలని, అదే సమయంలో పనుల నాణ్యతా విషయంలో రాజీపడకుండా నిర్మాణాలు చేపట్టాలని సూచించారు.



## మంత్రి నారా లోకేష్ ని మర్యాదపూర్వకంగా కలిసి, స్వాగతం పలికిన కర్నూల్ జిల్లా ఎస్పీ.

**కర్నూలు ,, మార్చి 1 (హంస వాయిస్ ):**

కర్నూలు జిల్లా , మంత్రాలయం దేవస్థానం పర్యటనలో భాగంగా రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి,ఐటి,ఎలక్ట్రానిక్ అండ్ కమ్యూనికేషన్స్,ఆర్టీజీ శాఖా మంత్రి నారా లోకేష్ శనివారం ఉదయం మంత్రాలయం చేరుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ మంత్రివర్యులకు మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.

## ఘనంగా ప్రజా పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కె.బలరాం జన్మదిన వేడుకలు.



**కర్నూలు:, *మార్చి 1 ( హంస వాయిస్):**

ప్రజా పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు,ప్రముఖ అడ్వకేట్ కె.బలరాం జన్మదిన వేడుకలు కర్నూలు నగరంలోని స్థానిక ప్రజా పరిరక్షణ సమితి కార్యాలయంలో సమితి నాయకులు కేక్ కట్ చేసీ ఘనంగా నిర్వహించారు,కార్యక్రమంలో ముందుగా వ్యవస్థాపక అధ్యక్షులు కె.బలరాంను పూలమాలలు,శాలువలతో సత్కరించారు అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న సమితి గౌరవాధ్యక్షులు పద్మానంద యోగి, డేవిడ్ రంజిత్ కుమార్, రాయలసీమ విద్యార్థి పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు రాయలసీమ రవికుమార్ కె.బలరాం ప్రజా పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో చేపట్టే సేవా కార్యక్రమాలు గురించి మాట్లాడుతూ సమితి ఆధ్వర్యంలో కరోనా సమయంలో వందరోజులు పాటు అన్నదాన కార్యక్రమం, నిత్యావసర సరుకుల పంపిణీ,ప్రజా సమస్యలపై పోరాటం,కర్నూలులో హైకోర్టు ఏర్పాటు కోరకు ఉద్యమాలు, రాయలసీమ సమస్యలు,ప్రజా సమస్యలపై అనేక కార్యాక్రమాలు నిర్వహించడం చేసారని భవిష్యత్తులో మరిన్ని ప్రజా ప్రయోజన కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు అలాగే ప్రజా పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో కె.బలరాం జన్మదినోత్సవం సందర్భంగా ఉశేనయ్య,రాజువారి బృందం స్వచ్ఛందంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో అమిత హాస్పిటల్ యండీ కృష్ణ చాపే,కల్లూరు వెంకటేశ్వర్లు,శివమణి, పురుషోత్తం, కుమారస్వామి, సురేష్ కుమార్,మగ్బల్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్ వాడకంపై అవగాహన సదస్సు

కొత్తపల్లి మర్చి 1 (హంసవాయిస్ ): శనివారం దుద్యాల గ్రామము నందు రహదారి భద్రత నియమాలు హెల్మెట్ వాడకం పై అవగాహన సదస్సు ను కొత్తపల్లి పోలీస్ లు ఏర్పాటు చేయడం జరిగింది . కొత్త మోటార్ వాహనాల చట్టం ప్రకారం డ్రైవింగ్ చేసేటప్పుడు హెల్మెట్ ధరించకపోతే 1000/ లైసెన్స్ లేకుండా వాహనం నడిపితే 10000/ జరిమానా విధించబడుతుందని ప్రజలకు చూచించారు

## మొదటి హామీకే దిక్కులేదు..
# మహిళలకు ఉచిత బస్సు ఊసే లేదు

**కొత్తూరు సత్యం**

**కర్నూలు, మార్చి 1 ( హంస వాయిస్ ):**

కూటమి ఇచ్చిన హామీలు మొట్టమొదటి హామీ నిరుద్యోగ భృతి ఆ హామీని కూడా నిలబెట్టుకోలేని ప్రభుత్వం మాటలు ఎక్కువ చేతల్లో తక్కువ కర్నూల్ డి సి సి మాజీ ప్రధాన కార్యదర్శి కొత్తూరు సత్యనారాయణ గుప్తా విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొదటి సారిగా ప్రవేశపెట్టిన బడ్జెట్ పై ఆయనను కలిసిన విలేకరులతో మాట్లాడుతూ నెలకు 3000 రూపాయలు నిరుద్యోగ భృతి ఇస్తాం అధికారంలోకి వచ్చాక అంటూ చెప్పిన నాయకులు, అధికారంలోకి వచ్చాక నిరుద్యోగ భృతి కి ఒక్క ఐదు పైసలు కూడా నిధులు కేటాయించలేదని ఆయన విమర్శించారు. ఇక రెండో పథకమైన తల్లికి వందనం కు కేటాయించిన బడ్జెట్ ఇంకా 3 వేల కోట్లు అవసరమని ఆయన తెలిపారు. ఈ నిధులు కేటాయించకపోతే సుమారు 20 లక్షల మంది విద్యార్థులకు ఈ పథకం వర్తించదని ఆయన తెలిపారు. ఇక మూడవ పథకమైన అన్నదాత సుఖీభవ పథకం కు ఇంకా నాలుగు వేల కోట్ల రూపాయలు అవసరమని ఆయన తెలిపారు. నాలుగో హామీ ప్రతి ఇంటికి ఉచితంగా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు కోటి 55 లక్షల మంది ఈ పథకం కు అర్హులైతే దాన్ని 95 లక్షలకు కుదించారని ఆయన విమర్శించారు ఇంకా 1300 కోట్లు కోట్లు అవసరమని



ఆయన తెలిపారు. ఐదు హామీ విషయానికి వస్తే ప్రతి మహిళకు నెలకు 1500 పథకం దీనిని తెలుగుదేశం పార్టీ వారు బలంగా ప్రచారం చేశారని ఈ పథకానికి సుమారు 32 వేల కోట్లు అవసరమని ఈ బడ్జెట్ లో ఒక్క రూపాయి కూడా కేటాయించలేదు ఎందుకు అని ఆయన ప్రశ్నించారు. ఇక ఆరో హామీ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం ఈ పథకం కు 350 కోట్లు ఖర్చు అవుతుంది అయితే ఈ పథకానికి బడ్జెట్లో కేటాయింపులు శూన్యం అని ఆయన తెలిపారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన ఆరు పథకాలలో మూడు పథకాలకు నిధులు అరకొర మిగతా మూడు పథకాలకు మంగళం పాడారని ఆయన ఎదవ చేశారు ఇప్పటికైనా ప్రజలు తెలుగుదేశం పార్టీ గాని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గాని మాటలు ఎక్కువ చెప్తారు చేతుల్లో తక్కువ చూపిస్తారని అదే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఉంటే ఇచ్చిన హామీలను నూటికి నూరుపాళ్ళు నెరవేరుస్తారని ఆయన తెలిపారు. ప్రజలు ఇప్పటికైనా మంచి ఆలోచనతో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి ఉండి ఉంటే ఇచ్చిన హామీలను అమలు జరిగేదని అని తెలిపారు.

కర్నూలు ఉమ్మడి జిల్లా లో ఉన్న ప్రాజెక్టులు పట్ల వివక్షత చూపించారని గుండ్రేవుల గురించి ఊసే లేదని, వేదవతి ఆర్డీఎస్ కుడి కాలువలకు నిధులు కరువు అయిందని గతంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా శంకుస్థాపన జరిగిన గుండ్రేవుల రిజర్వాయర్ కు ఒక్క పైసా కూడా నిధులు కేటాయించలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆనాడు 2980 కోట్లు పరిపాలన అనుమతి ఇచ్చారని.. నేడు మంగళం పాడారని ఆయన విమర్శించారు. పత్తికొండ, ఆలూరు నియోజకవర్గం 60 వేల ఎకరాలకు సాగునీరు ఇచ్చే హంద్రీనీవా, పత్తికొండ రిజర్వాయర్ కుడి ఎడమ కాలువల నిధులు కేటాయించకపోవడం ఏంటని ఆయన ప్రశ్నించారు. అనంతపురం, చిత్తూరు జిల్లాలకు కృష్ణా జలాలు తీసుకెళ్లడానికి ప్రధాన కాలువ విస్తరణకు మాత్రమే పెద్దపీట వేయడం జరిగిందన్నారు.

## కే వి సుబ్బారెడ్డి, అశోక్ ఇంజనీరింగ్
# కాలేజీలపై చర్యలు తీసుకోవాలి

**కర్నూలు ప్రతినిధి, మార్చి 1 ( హంస వాయిస్):**

డుపాడు గ్రామ ప్రజలను అనారోగ్య పాలు చేస్తున్న కెవి సుబ్బారెడ్డి,అశోక్ ఇంజనీరింగ్ కాలేజీలపై చర్యలు తీసుకోవాలి అని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి రామకృష్ణ డిమాండ్ చేశారు. శనివారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కాలేజీ ఎదుట దీక్షలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కల్లూరు మండలం దుపాడు గ్రామంలో సుమారు 300 కుటుంబాలు నివాసం ఉంటున్నాయి, గ్రామాన్ని కార్పోరేషన్లో విలీనం చేశారు కానీ కనీస సౌకర్యాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారు అని అన్నారు. ఇటువంటి సమయంలో కేవీ సుబ్బారెడ్డి ఇంజనీరింగ్ కాలేజీ, అశోక మహిళా ఇంజనీరింగ్ కాలేజీల బాత్రూంలో నీళ్లు, టాయిలెట్స్ నీళ్లు హంద్రీ నదిలోకి వదిలి ( రింగు బావి దగ్గర ) కలుషితం చేసి గ్రామ ప్రజలను పూర్తిగా అనారోగ్యాల పాలు చేస్తున్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామ ప్రజలు నిత్యం వాంతులు, విరోచనాలు, విష జ్వరాల బారిన పడి అనారోగ్యం పాలవుతున్నారు భయభ్రాంతులకు గురవుతూ ఆందోళన చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై అనేకమార్లు అధికారులకు విజ్ఞాపన చేసినప్పటికీ స్పందించడం లేదని అగ్రహం వ్యక్తం చేశారు .గుడ్లప్పగించి చూస్తున్నారు తప్ప మురుగునీరు రాకుండా కట్టడి చేయడం లేదు అని అన్నారు. దీని వెనకాల ఉండే రహస్యం ఏమిటో గ్రామ ప్రజలకు అర్థం కావడం లేదు వారు ప్రశ్నించారు. కనీసం మంచినీటిని కూడా నోచుకోలేక కార్పొరేట్ కాలేజీలు వదిలిన మురికి నీటిని తాగవలసిన దుస్థితి గ్రామ ప్రజలకు పట్టింది అని అన్నారు. ఇదేనా ప్రజా ప్రభుత్వం అంటే అని వారు నిలదీశారు. ప్రజలను పక్కదారి పట్టించడం, మోసం చేయడం అంతేకాదు కొంతమందిని ప్రలోభ పరుచుకొని తమ కాలేజీలో మురుకునీళ్లు నదిలోకి పంపుతున్నారు అని అన్నారు. పైగా ఫిల్టర్ నీళ్లు అందిస్థామని చెబుతున్నారు. హంద్రీనదిలో మాకు ఉన్న సురక్షితనీరు వదులుకోవడానికి సిద్ధంగా




లేమని గ్రామ ప్రజలందరూ ముక్తకంఠంతో చెప్పాలని వారు కోరారు . మాకు ఉన్న మంచినీటి సౌకర్యాలు వదులుకొని వాటిని భ్రష్టి పట్టించి ఎవరో అందించే ఎప్పుడు అందిస్తారు ఏమో, ఎప్పుడు నిలిపివేస్తారో తెలియని ఆ నీళ్ల కోసం ఎదురుచూడాల్సినటువంటి దుర్గతి మాకు ఏమిటి, మాకు హంద్రీనదినీళ్లు సురక్షితంగా ఉంటే చాలు మీరు ఏమి ఇవ్వవలసిన అవసరం లేదు అని ఈరోజు ధూపాడు గ్రామ ప్రజలు, సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కాలేజీల ఎదుట సామూహిక దీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ దీక్షలు రేపు కూడా కొనసాగుతాయని వారు తెలిపారు . ఈలోగా అశోక్ ఉమెన్ కాలేజీ యాజమాన్యం అమ్మాయిలను శిబిరం దగ్గరికి పంపి గొడవ చేసే ప్రయత్నం సరైన పద్ధతి కాదని ప్రజాస్వామ్య విరుద్ధమని ప్రజలు తమ సమస్యను శాంతియుతంగా నిరసన తెలియజేసే హక్కు ఉందని హక్కును రెండు కాలేజీల యాజమాన్యం కాలరాసే ప్రయత్నం చేశారని దీనిని ప్రజలు ప్రజాతంత్ర వాదులు ప్రజాసంఘాల నేతలు మేధావులు పార్టీలు ఖండించాలని వారు విజ్ఞప్తి చేశారు.

ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ జిల్లా కమిటీలు మద్దతు ప్రకటించాయి ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎస్ అబ్దుల్లా రంగప్ప నగర కార్యదర్శి సాయికుమార్ ఉపాధ్యక్షులు పృథ్వి డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి నగేష్ మాట్లాడుతూ కాలేజీ యాజమాన్యం గ్రామ ప్రజలకు తాగునీటికి భంగం కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కేవలం కాలేజీల లాభార్జనే కాకుండా చుట్టుపక్కల గ్రామాల ప్రజల ఆరోగ్యాలను దృష్టిలో పెట్టుకొని వివరించాలని గ్రామ ప్రజలు చేస్తున్న పోరాటం న్యాయమైనదని వారికి వారి పోరాటానికి భారత విద్యార్థి ఫెడరేషన్ భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య జిల్లా కమిటీలు అండగా ఉంటాయని వారి యొక్క సంఘీభావాన్ని ప్రకటించారు. సమస్య పరిష్కారము కానీ ఎడల సిపిఎం పార్టీ మరియు గ్రామ ప్రజల ఆధ్వర్యంలోసోమవారం రోజు జరిగే కల్లూరు మండల తహసిల్దార్ కార్యాలయం ముట్టడి చేయడం కోసం మేము కూడా భుజం భుజం కలుపుతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో హరిబాబు దూపాడు గ్రామ ప్రజలు షేక్షావలి, ఈశ్వర్, వినోద్, గాలేన్న, నారాయణ తదిత



## బ్రహ్మోత్సవాలకు ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

**ఆళ్లగడ్డ, మార్చి1 (హంస వాయిస్) :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిలంలో ఈ నెల 3 నుండి జరగనున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆదేశించారు. శనివారం అహోబిలంలో జరిగిన బ్రహ్మోత్సవ ఏర్పాట్ల సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడుతూ అన్ని శాఖలు సమన్వయంతో కలసి కట్టుగా పని చేయాలని కోరారు. రెవెన్యూ శాఖ, విద్యుత్ శాఖ, ఆర్టీసీ, పంచాయతీ రాజ్, ఆర్డబ్ల్యూఎస్ , పోలీస్ శాఖ తదితర అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష జరిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆమె అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల ఆర్డీవో విశ్వనాథ్, మఠం మేనేజర్ మురళీధరన్, ఆళ్లగడ్డ డిఎస్పి ప్రమోద్, ఎమ్మార్వో జ్యోతి రత్నకుమారి, రూరల్ సీఐ మురళీధర్ రెడ్డి, వైకుంఠం, ప్రధాన అర్చకులువేణుగోపాలన్,డిఈఅర వికాంత్ చౌదరి, రూరల్ఎస్సైహరిప్రసాద్,మనీ యార్ సౌమ్యనారాయన్తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్ల పంపిణీలో పాల్గొన్న ఎమ్మెల్యే అఖిలప్రియ



**ఆళ్లగడ్డ, మార్చి1 (హంస వాయిస్ ) :** స్థానిక అమ్మవారి శాల వీధిలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ శనివారం పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరికీ పెన్షన్ మాత్రం ఒకటవ తేదీకి కచ్చితంగా ఇస్తామని కూటమి ప్రభుత్వం భరోసా ఇచ్చిందన్నారు. ప్రభుత్వంలో బడ్జెట్ ఉన్న లేకున్నా ప్రజలకు ఒకటో తారీఖున పెన్షన్ ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారన్నారు. గత ప్రభుత్వంలో సమయానికి పెన్షన్ ఇవ్వలేదన్నారు. వైసిపి నాయకులకు ఏమి చేయాలో తెలియక మీడియాలో నైనా కనబడితే గుర్తు ఉంటామని కనిపిస్తున్నారన్నారు. ప్రతిపక్ష హోదాకు మీరు అనర్హులని ప్రజలు తేల్చి చెప్పారన్నారు. అసెంబ్లీలో సమస్యల గురించి మాట్లాడమంటే పేపర్లు చించేసి వైయస్ జగన్ మోహన్ రెడ్డి వాకౌట్ చేశారన్నారు. సూపర్ సిక్స్ పథకాలు కచ్చితంగా అమలు చేస్తామన్నారు. రాష్ట్రాన్ని మూడు రాజధానిలుగా విడదీసి ప్రాంతాల మధ్య గొడవలు సృష్టించే ప్రయత్నం వైసిపి ప్రభుత్వం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు ప్రగతే దేశ ప్రగతి



- కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా రైతులకు మరింత మేలు
- వెబినార్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

**కర్నూలు ప్రతినిధి, మార్చి 1 (హంస వాయిస్)**

: రైతులు అభివృద్ధి చెందితే దేశం అభివృద్ధి చెందుతుందని, రైతుల అభివృద్ధే తమ ధ్యేయమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. శనివారం వ్యవసాయం, గ్రామీణ శ్రేయస్సు పై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వెబినార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ముఖ్య అధికారులు పాల్గొని మాట్లాడారు. డిపార్ట్‌మెంట్ అఫ్ ఫైనాన్సియల్ సర్వీసెస్, మినిస్ట్రీ ఆఫ్ అగ్రికల్చర్ అండ్ ఫార్మర్స్ వెల్ఫేర్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ అనిమల్ హస్బండ్రీ అండ్ డైరీ, డిపార్ట్మెంట్ ఆఫ్ ఫిషరీస్ సంయుక్త ఆధ్వర్యంలో ''వ్యవసాయం మరియు గ్రామీణ శ్రేయస్సు'' అంశంపై ముఖ్యమైన వెబినార్ కార్యక్రమం కర్నూలులోని ఉద్యాన భవనం, %A% క్యాంపు ప్రాంగణంలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరిగింది. ఈ కార్యక్రమంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. కర్నూలు జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ ఎస్.ఆర్. రామచంద్రరావు తెలియజేసిన వివరాల ప్రకారం, ఈ ఆర్థిక సంవత్సరం బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రకటించినట్లుగా, కిసాన్ క్రెడిట్ కార్డ్ ద్వారా అందించబడే వ్యవసాయ వడ్డీ రుణ రాయితీ 3 లక్షల నుండి ?5 లక్షలకు పెంచనున్నట్లు తెలియజేశారు . దీని ద్వారా వ్యవసాయ రంగంలో స్వల్పకాలిక రుణాలు మరింత పెరిగి, రైతులకు ఉపయోగపడతాయి. కర్నూలు జిల్లాలో డిసెంబర్ నాటికి 4,04,799 రైతులకు 6,985.98 కోట్లు స్వల్పకాలిక రుణాలు మంజూరు చేసినట్లు, రాబోయే రబీ సాగులో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వెసులుబాటుతో దాదాపు 4 లక్షల మందికి మేలు జరుగుతుందని తెలియజేశారు.

ప్రస్తుతం వ్యవసాయ క్రెడిట్ సంబంధిత ప్రధాన సవాళ్లు:.........

క్రెడిట్ పరిమితిలో మార్పుల అవసరం 200607 నుండి రుణ పరిమితిలో మార్పులేకుండా ఉంది. పెరిగిన సాగు ఖర్చులను దృష్టిలో ఉంచుకుని సవరించాల్సిన అవసరం ఉంది.

అనధికారిక రుణ వనరులపై ఆధారపడటం నాబార్డ్ నివేదిక 2022 ప్రకారం, 25% వ్యవసాయ రుణాలు అధిక వడ్డీ రేట్లతో వ్యవసాయేతర వనరుల ద్వారా లభిస్తున్నాయి.

పశు సంవర్ధక, మత్స్యకార రైతులకు తక్కువ రుణ పరిమితి ` ప్రస్తుతం వ్యవసాయ కిసాన్ క్రెడిట్ కార్డు పరిమితి ?3 లక్షలు కాగా, పశు సంవర్ధక మరియు మత్స్యకార రైతులకు ఇది 2 లక్షలుగా ఉంది. దీని వల్ల సంబంధిత రంగాలలో పెట్టుబడులు తగ్గుతున్నాయి.

వర్షాధారిత మరియు గిరిజన ప్రాంతాల్లో అసమాన క్రెడిట్ వితరణ చాలా ప్రాంతాల్లో వ్యవసాయ రుణ ప్రాప్తి తగ్గిపోతోంది. దీన్ని అధిగమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది.

రుణ పరిమితి పెంపుతో రైతులకు కలిగే ప్రయోజనాలు:......

202324లో వ్యవసాయ రుణ లబ్ధి 9.81 లక్షల కోట్ల నుంచి 202930 నాటికి ?20 లక్షల కోట్లకు పెంచే లక్ష్యంతో ప్రభుత్వం కృషి చేస్తోంది. అధిక విలువ గల ఉద్యానవన, వాణిజ్య పంటలు, డెయిరీ, పౌల్ట్రీ, మత్స్య కార్యకలాపాల్లో పెట్టుబడులు పెరుగుతాయి.

రైతులు మెరుగైన విత్తనాలు, ఎరువులు, యాంత్రీకరణ, పోస్ట్‌హార్వెస్ట్ సదుపాయాలు పొందేందుకు మరింత క్రెడిట్ వాడుకునే అవకాశం ఉంటుంది.

ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన (పిపంపఫ్‌బి) పశువుల బీమా పథకాలతో కెసిసిని సమగ్రంగా అనుసంధానించేందుకు చర్యలు తీసుకోనున్నారు.

ఈ కార్యక్రమంలో కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ మాట్లాడుతూ దేశంలో రైతులకు మేలుచేసే దిశగా ప్రధాన మంత్రి ఎన్నో పథకాలను శ్రీకారం చుట్టారని తెలిపారు. ప్రధాని ప్రవేశపెట్టిన కొత్త కిసాన్ క్రెడిట్ కార్డ్ (కెసిసి) ద్వారా దేశవ్యాప్తంగా రైతులకు మరింత ప్రయోజనం కలుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమం లో కర్నూలు జిల్లా నాబార్డ్ డీడీఎం , వ్యవసాయ శాఖ, పశు సంవర్ధక శాఖ, మత్స్య శాఖ జిల్లా అధికారులు, కర్నూలు జిల్లా అన్ని బ్యాంకు జిల్లా అధికారులు, వివిధ ప్రాంతాల రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ఉత్కంఠంగా రెండు రోజులపాటు సాగిన కబడ్డీ ఆటల పోటీలు

- నువ్వా నేనా అన్ని తలపడిన ఇరు జట్లు...
- మొదటి విజేత ములమల్ల జట్టు (తెలంగాణ రాష్ట్రం) కైవసం...
- విజేతలకు బహుమతి ప్రధానం చేస్తున్న దాతలు టిడిపి నాయకులు షాషావలి,షేక్షవలి...



**ఓర్వకల్ మార్చి 1 (హంస వాయిస్):**

కాల్వబుగ్గ రామేశ్వర స్వామి మహాశివరాత్రి సందర్భంగా అంతర్రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలను నిర్వహించారు.ఈ పోటీలో రెండు తెలుగు రాష్ట్రాల నుంచి జట్లు పాల్గొన్నాయి. రెండు రోజులపాటు నువ్వా నేనా తలబడి ఉత్కంఠంగా సాగి శనివారం ముగిసాయి. ఈ కబడ్డీ ఆటల పోటీల్లో ఇరుజట్లతో తలబడి మొదటి విజేత రూ, 40/ వేలు మూలమల్ల తెలంగాణ రాష్ట్రం కైవసం చేసుకుంది. వారికి దాతలు టిడిపి హుస్సేనాపురం నాయకులు హుస్సేన్న, అన్వర్ భాష బహుమతిని అందజేశారు. రెండో విజేత రూ, 30/వేలు గోనగండ్ల జట్టుకు బహుమతిని దేవస్థానం వారు అందజేశారు. మూడో విజేత రూ, 20/వేలు హుసేనాపురం జట్టుకు దాతలు మహమ్మద్ హుస్సేన్ బహుమతిని అందజేశారు. నాలుగో విజేత రూ, 10/వేలు భీంపురం (తెలంగాణ) జట్టుకు దాతలు మహమ్మద్ రఫీ బహుమతి అందజేశారు. ఐదవ విజేత రూ, 5/వేలు నూతన పల్లె జట్టుకు దాతలు షాషావలి బహుమతిని అందజేశారు. ఆరవ విజేత రూ,3/వేలు కొమరోలు జట్టుకు దాతలు షాషావలి బహుమతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో హుసేనాపురం క్రీడాకారులు షఫీ, సాయి, తదితరులు పాల్గొన్నారు.

# అహోబిలం చేరుకున్న 46వ పీఠాధిపతి

## పూర్ణకుంభంతో స్వాగతం పలికిన ఆలయ అర్చకులు

**ఆళ్లగడ్డ మార్చి1 (హంస వాయిస్):** అహోబిలం 46వ పీఠాధిపతి శ్రీవన్ శఠగోప రంగనాథ యతేంద్ర మహాదేశికన్ శనివారం అహోబిలం చేరుకున్నారు. మార్చి 4 నుండి అహోబిలం బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఆయన శిష్య పరివారంతో అహోబిలం చేరుకున్నారు. ప్రధాన అర్చకులు వేణుగోపాలన్ బృందం ఆలయ సాంప్రదాయాన్ని అనుసరించి పీఠాధిపతి వారికి పూర్ణకుంభం స్వాగతం పలికి స్వామివారి మాల, గంధం, పరి వటం తో సత్కరించారు. అనంతరం నూతన గరుడ విగ్రహాన్ని ఆవిష్కరించి అహోబిలం పీఠాధిపతి పూజ చేశారు. ఈ గరుడ విగ్రహాన్ని ఆళ్లగడ్డకు చెందిన యోగ టీచర్ ఎర్రం వెంకటాద్రి, భాగ్యలక్ష్మి దంపతుల సహకారంతో ఏర్పాటు చేశారు. వారిని పీఠాధిపతి పట్టు వస్త్రంతో, గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అహోబిలం ప్రధాన అర్చకులు వేణుగోపాలచార్యులు, జనరల్ మేనేజర్ మురళిధరన్, మనీ యార్ లు, సౌమ్య నారాయణ, సుదర్శన్ లు, వైకుంఠం అర్చకులు మధుసూదన్, ఏడిఈ రవికాంత్ చౌదరి లు పాల్గొన్నారు.



## హెల్మెట్ వాడకంపై అవగాహన సదస్సు

**కొత్తపల్లి మర్చి 1 (హంసవాయిస్ ):**

శనివారం దుద్యాల గ్రామము నందు రహదారి భద్రత నియమాలు హెల్మెట్ వాడకం పై అవగాహన సదస్సు ను కొత్తపల్లి పోలీస్ లు ఏర్పాటు చేయడం జరిగింది . కొత్త మోటార్ వాహనాల చట్టం ప్రకారం డ్రైవింగ్ చేసేటప్పుడు హెల్మెట్ ధరించకపోతే 1000/లైసెన్స్ లేకుండా వాహనం నడిపితే 10000/ జరిమానా విధించబడుతుందని ప్రజలకు చూచించారు

# విద్యార్థిని శ్రీలేఖ ను పరామర్శ కలెక్టర్ పి.రంజిత్ బాషా

**మెరుగైన వైద్య సేవలు అందచేయాలని వైద్యాధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్**



**కర్నూలు, మార్చి 1 ( హంస వాయిస్ )::**

సి.బెళగల్ మండలం, పోలకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8 వ తరగతి చదువుతున్న విద్యార్థిని శ్రీలేఖ మీద చెట్టు విరిగి పడడంతో గాయాలై ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి లో అడ్మిట్ చేసిన నేపథ్యంలో శనివారం ఉదయం 6 గంటలకు ఆస్పత్రికి వెళ్లి జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా విద్యార్థినిని పరామర్శించారు. పోలకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్ డే సందర్బంగా పాఠశాల లో సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా స్కూలు ఆవరణంలో మీటింగ్ జరుగుతుండగా హఠాత్తుగా పక్కన ఉన్న చెట్టు కూలిపోయి విద్యార్థుల మీద పడడంతో 8వ తరగతి చదువుతున్న శ్రీలేఖ అనే విద్యార్థిని కి నడుముకు గాయాలు కాగా మరో 6 మందికి చిన్న పాటి గాయాలు అయ్యాయి. నడుముకు దెబ్బ తగిలిన విద్యార్థినిని అంబులెన్స్ లో గ్రామంలో ఉన్న పి హెచ్ సి కి తరలించి, అక్కడ ఫస్ట్ ఎయిడ్ చేయించి, కర్నూలు జనరల్ హాస్పిటల్ లో అడ్మిట్ చేశారు.. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో ఉన్న విద్యార్థినిని పరామర్శించారు.. విద్యార్థిని ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినికి మెరుగైన వైద్య సేవలు అందచేయాలని ఆస్పత్రి సూపరింటెండెంట్, వైద్యులను ఆదేశించారు..తల్లిదండ్రులతో మాట్లాడి, ఆందోళన చెందవద్దని, విద్యార్థినికి మెరుగైన వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకుంటామని, ప్రభుత్వం అండగా ఉంటుందని కలెక్టర్ తల్లిదండ్రులకు ధైర్యం చెప్పారు.. కలెక్టర్ వెంట ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, సంబంధిత విభాగాల వైద్యులు ఉన్నారు.

## ఆంధ్ర నీటి వాటా పై కర్ణాటక రైతుల పెత్తనం



**- ఎలాంటి అనుమతి లేకుండా కాలువపై పైప్లైన్ నిర్మాణం...**

**- అడ్డుకున్న టిబి బోర్డు అధికారులు,డిసి చైర్మన్ మిక్కిలినేని వెంకట శివప్రసాద్**

**హోళగుంద, మార్చ్ 1 (హంస వాయిస్ ):**

తుంగభద్ర జలాశయం నుండి విడుదలవుతున్న ఎల్ ఎల్ సి దిగువ కాలువకు సంబంధించి ఆంధ్రకు అందుతున్న నీటి వాటాకు కర్ణాటక రైతుల పెత్తనం పై బోర్డ్ అధికారులు, డి ఈ హసన్, ఏఈ దుర్గాప్రసాద్, డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ మిక్కిలినేని వెంకట శివప్రసాద్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా శనివారం వారు విలేకరులతో మాట్లాడుతూ తుంగభద్ర దిగువ కాలువ 146వ కిలోమీటర్ వద్ద కర్ణాటక ప్రాంతం మౌకా నియోజకవర్గ పరిధిలోని ఎర్రగుడి గ్రామానికి చెందిన కర్ణాటక రైతులు దిగువ కాలువకే శాశ్వత పైప్ లైన్ అమర్చి నీరు మళ్లిస్తున్న సమాచారాన్ని అందుకుని నిలుపుదల చేయడం జరిగిందన్నారు. ఎటువంటి అనుమతి లేకుండా కాలువపై పైప్లైన్ నిర్మాణం ఏ విధంగా చేపడతారని కర్ణాటక రైతులపై మండిపడ్డారు. త్రాగునీరుకై ట్యాంకర్ల ద్వారా, ఇంజన్ ద్వారా నీటిని తీసుకువెళ్లాలి తప్ప శాశ్వతంగా పైప్లైన్ నిర్మాణం ఏ విధంగా చేపడతారని మండిపడ్డారు. ఇటువంటి సంఘటనలు పునరావృతమైతే చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి వెనకాడబోమని హెచ్చరించారు.

## ఆళ్లగడ్డలో ఇసుక దొరకక ఇబ్బందులు

**- భూమా కిషోర్ రెడ్డి**

**ఆళ్లగడ్డ , మార్చి1 (హంస వాయిస్)::** తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు సంవత్సరం కావస్తుందని ఇసుక ఫ్రీగా దొరకడం లేదని ఆళ్లగడ్డ తాలూకా వైసిపి నాయకులు భూమా కిషోర్ రెడ్డి విమర్శించారు. శనివారం ఆయన స్థానిక తహసిల్దార్ కార్యాలయ ఆవరణంలో విలేకరులతో మాట్లాడుతూ పట్టణంలో ఇసుక రీచ్ ఏర్పాటు చేసినప్పటికీ ఇసుక దొరకడం లేదని ఆరోపించారు. ఒకవేళ బయటనుంచి తెప్పించుకున్న ట్రాక్టర్లను, లారీలను పోలీసులు సీజ్ చేయడం జరుగుతుందన్నారు. ఇసుక రీచ్ ఉన్నప్పటికీ ఇసుక ఎక్కడికి పోతుందన్నారు. కొన్ని వేల టన్నుల ఇసుక డంప్ అవుతున్నప్పటికీ ఇసుక ఎక్కడికి పోతుందో ఎవరికి అర్థం కావడం లేదన్నారు. ఆ విషయమై తహసిల్దార్ తో మాట్లాడుదాం అని వచ్చానని ఆమె అందుబాటులో లేదన్నారు. ఇసుక దొరకక ఎంతోమంది ఇబ్బందులు పడుతున్నారని పనులు లేక భవన నిర్మాణ కార్మికులు ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత వైసిపి హయాంలో ఇసుక కొరత ఉందని టిడిపి నాయకులు గగ్గోలు పెట్టారన్నారూ



# 9 నెలలుగా 99 శాతం పెన్షన్లు 1న విజయంతంగా అందజేస్తున్నాం: మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి



**బనగానపల్లె , మార్చి 1 ( హంస వాయిస్ ):**

ఎన్డీయే కూటమి, చంద్రబాబు నాయకత్వంలోనే రాష్ట్రంలో అభివృద్ధి సాధ్యమని రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అన్నారు.. నేడు బనగానపల్లె మండలం నందివర్గం గ్రామంలో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నందివర్గంలో పింఛన్ లబ్ధిదారులకు వారి ఇంటి వద్దే ఫించన్లు అందజేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్థన్ రెడ్డి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత గత 9 నెలలుగా 1 వ తేదీన 99 శాతం పింఛన్లను లబ్ధిదారులకు వారి ఇంటి వద్దనే సచివాలయ ఉద్యోగులు, ప్రభుత్వ ఉద్యోగుల సాయంతో ఇవ్వడం జరుగుతుందన్నారు. నేడు ఒక్క బనగానపల్లెలో మండలంలోనే దాదాపు రూ. 5.35 కోట్లు ఫించన్ల పంపిణీ కార్యక్రమం ద్వారా అందజేస్తున్నామని మంత్రి తెలిపారు. మ్యానిఫెస్టోలో చెప్పిన విధంగా సూపర్ సిక్స్ ను విజయవంతంగా అమలు చేస్తూ.. ఫించన్ రూ. 4 వేల కు పెంచడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా, పేద ప్రజల అవసరాలను గుర్తించి, వృద్ధులు, వికలాంగులను ఆదుకోవాలనే లక్ష్యంతో పెన్షన్ పెంచడం జరిగిందన్నారు. రాష్ట్రంలో నేడు సంక్షేమం - అభివృద్ధిని సమపాళ్లలో పరుగులు పెట్టిస్తున్నామన్నారు.. నరేంద్రమోదీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ల ఆధ్వర్యంలో గ్రామాల్లో సీసీ రోడ్లు పరుగులు పెట్టిస్తున్నామన్నారు.. గత 5 ఏళ్లలో గ్రామాల్లో ఒక్క అభివృద్ధి కార్యక్రమం చేపట్టి తట్టెడు మట్టి వేసిన పాపాన కూడా పోలేదన్నారు. పైగా ఆర్థికంగా రాష్ట్రం నష్టపోయేలా నాటి పాలన సాగిందన్నారు.. కేంద్రంలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వం సహకారంతో, రేయింబవళ్లు కష్టపడుతూ చంద్రబాబు రాష్ట్రాన్ని తిరిగి గాడిన పెట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు. గత 5 ఏళ్ల పాలనలో పంచాయితీలను, సర్పంచ్ లను పూర్తిగా నిర్వీర్యం చేశారన్నారు. నేడు పల్లె పండుగ ద్వారా ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు, డ్రెయిన్లు వంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు.

నేడు కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో బడ్జెట్ లో అన్ని వర్గాలు - అన్ని రంగాలకు సమ ప్రాధాన్యత కల్పించడం జరిగిందన్నారు. కానీ కరపత్రిక సాక్షిలో మాత్రంలో బడ్జెట్ పై కూడా ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. వై నాట్ 175 అన్న వైసీపీకి 11 సీట్లు ఇచ్చి ప్రజలు ప్రతిపక్షం కూడా లేకుండా పక్కన పెడితే, నేడు ప్రజల తరపున అసెంబ్లీలో వాయిస్ వినిపించకుండా ఇళ్లల్లో, క్యాంప్ ఆఫీసుల్లో కూర్చొవడం సరికాదన్నారు. వైసీపీకి ప్రజలే ప్రతిపక్ష హోదా ఇవ్వలేదనే విషయం మర్చిపోయి, ప్రతిపక్ష హోదా కోసం పోరాటం చేయడం విడ్డూరమన్నారు.

**గత 9 నెలల పాలనలో రాష్ట్రంలో ఉద్యోగులు, రైతులు అన్ని వర్గాలకు సంతృప్తికరమైన పాలన అందిస్తున్నామన్నారు..రాబోయే కాలంలో పోలవరం, అమరావతి కూడా కూగా పూర్తి చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి మార్గంలో ముందుకు తీసుకెళ్తామన్నారు.. ఇదే సమయంలో గత ప్రభుత్వంలో అవినీతిని కూడా వెలికితీస్తామన్నారు.**

నందివర్గంలో గాలికుంటు వ్యాధి నియంత్రణ టీకాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి

జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకం కింద రాష్ట్ర పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నందివర్గం గ్రామంలో పశువుల కోసం ఏర్పాటు చేసిన గాలికుంటు వ్యాధి నివారణ టీకాల పంపిణీ కార్యక్రమంలో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి పాల్గొన్నారు... ఈ కార్యక్రమంలో రైతులు, ప్రజలు, పశుసంవర్ధక శాఖ అధికారులు పాల్గొనడం జరిగింది.